



Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 119 | ఆదివారం 5 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




# ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు

- ఉబర్, ర్యాపిడో, ఓలా తరహాలో యాప్
- 'ఆటో డ్రైవర్ సేవలో' సీఎం చంద్రబాబు
- 436 కోట్ల రూపాయలు ఖాతాల్లో జమ

**అమరావతి– సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్కరికి రూ.15వేల వంతున 2,90,669మంది ఆటో క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి 436 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి జమచేశారు. అంతకుముందు ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, ఐటి మినిస్టర్ నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌లు వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతే కాకుండా వేదికపైఉన్న నేతలందరూ ఆటో డ్రైవర్ల యూనిఫామ్ షర్టును ధరించారు. నిధులను ఖాతాల్లో జమ చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆటో, మాక్సిక్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఉబర్, ర్యాపిడో, ఓలా యాప్‌ల వల్ల ఆటో డ్రైవర్లు కొంత ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. యాప్ ద్వారా డ్రైవర్లకు బుకింగ్‌లు రావడంతో పాటు ప్రజలకు కూడా పడిగాపులు పడే అవసరం టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తామన్నారు. దీనికోసం అవసరమైతే కంట్రోల్‌రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్



**విజయవాడ – సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత

- మిగతా 2లో..

# 420 కోట్లు తాగేశారు..



**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** తెలంగాణలో బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిన తర్వాత ఒకరోజు గ్యాప్ తో దసరా వస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు రోజుల గ్యాప్ వస్తుంది. అరుదైన సందర్భాలలో సద్దుల బతుకమ్మ తర్వాత మరుసటి రోజు దసరా నిర్వహిస్తుంటారు. దసరా అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ. ఈ పండుగకు అందరి ఇళ్లల్లో సందడి వాతావరణం ఉంటుంది. పిల్లాపాపలతో కళకళలాడుతూ ఉంటుంది.దసరా రోజు విందు వినోదాలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఇంట్లోనూ మాంసాహారం ఉంటుంది. మాంసాహారం తో పాటు మద్యం.. ఇతర శీతల పానీయాలను కూడా తీసుకుంటారు.. సాధారణంగా తెలంగాణ పల్లెల్లో దసరా నాడు మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి. అయితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. దసరా అక్టోబర్ 2 న రావడంతో..

- మిగతా 2లో..



# ఇక ఉద్యోగాలే.. ఉద్యోగాలు

**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించేందుకు సిద్ధమైంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొన్ని నియామకాలను రేవంత్ సర్కార్ చేపట్టింది. డీఎస్సీ, గ్రూప్–1, గ్రూప్–1, గ్రూప్–3 నోటిఫికేషన్లు వేసింది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ఎప్పుడిస్తారని ప్రతిపక్షాలతోపాటు నిరుద్యోగ యువత ప్రశ్నిస్తోంది. ఈ మధ్య కాలంలో నిరుద్యోగులు ఆందోళనలు కూడా చేపట్టారు. అన్ని వైపుల నుంచి వస్తున్న ఒత్తిడి, లోకల్ బాడీ ఎన్నికలు, ఇతర కారణాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు సిద్ధమైంది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముగిసింది. పెండింగ్‌లో ఉన్న కొన్ని పోస్టుల భర్తీ కూడా జరిగిపోయింది. న్యాయపరమైన అడ్డంకులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే ఇకపై జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తే

- మిగతా 2లో..

# భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు



**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** బంగారం, వెండి ధరలు శనివారం భారీగా పెరిగి మరోసారి ఆల్ టైం రికార్డుకు చేరాయి. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.800 పెరిగి రూ.1,09,450కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.870 పెరిగి రూ.1,19,400 పలుకుతోంది. కేజీ వెండిపై ఏకంగా రూ.3,000 పెరగడంతో రూ.1,65,000 వద్ద ధర కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఇవే ధరలు ఉండనున్నాయి.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# టీడీపీ నాయకులే.... కల్తీ లిక్కర్ డాన్‌లు

- ప్రభుత్వ అండదండలతోనే కల్తీ మద్యం తయారీ.
- రాష్ట్రంలో టీడీపీ నాయకుల గుప్పెట్లో మద్యం సిండికేట్.
- కరోనా పరిస్థితులను అవకాశంగా మలుచుకుని కల్తీ మద్యం తయారీ
- శానిటైజర్ తయారీ పేరుతో అక్రమంగా స్పిరిట్ కొనుగోలు.
- ప్రతి మూడు క్వార్టర్ బాటిల్ విక్రయాల్లో ఒకటి కల్తీ బాటిల్
- బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు విచ్చలవిడిగా తాగిస్తున్నారు
- హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వంపై వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి




**హైదరాబాద్– సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** రాష్ట్రంలో టీడీపీ నాయకులు కల్తీ మద్యం డాన్‌లుగా మారి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులే పారుతోందని, టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకువెళ్ళారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త మద్యం పాలసీ ముసుగులో విచ్చలవిడిగా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించి, గ్రామగ్రామాన బెల్ట్ షాప్‌లను ఏర్పాటు చేయించి, ఈ కల్తీ మద్యాన్ని వాటి ద్వారా విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. నాణ్యమైన మద్యం పేరుతో సీఎం చంద్రబాబు చెబుతున్నది ఈ కల్తీ మద్యం గురించేనని, ప్రజల ప్రాణాలను బలిపెట్టి, టీడీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**డిస్టిలరీల స్థాయిలో కల్తీ మద్యం తయారీ యూనిట్లు**

నాణ్యమైన మద్యం సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లక్షలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుదేశం నాయకుల జేబులు నింపడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీకి సహకారం అందిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అండదండలతో టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ తయారు చేసి మందుబాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైయస్సార్సీపీ హయాంలో ప్రభుత్వమే లిక్కర్ అమ్మకాలు జరిపితే దానిపై విషప్రచారం చేసిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడంతో వారు రెచ్చిపోయి కల్తీ లిక్కర్ తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా మదనపల్లె సమీపంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో శుక్రవారం కల్తీ మద్యం రాకెట్ వ్యవహారం బయట పడింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏకంగా ఒక డిస్టిలరీ యూనిట్ స్థాయిలో రోజుకు 15వేల కేసుల

- మిగతా 2లో..

# ఇక ఉద్యోగాలే.. ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇప్పుడు నోటిఫికేషన్ క్యాలెండర్ విడుదల చేస్తే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఉండబోవని ఖాళీలు కూడా భారీగా ఉంటాయని చూస్తోంది. దాదాపు 30వేలకుపైగా ఖాళీలతో క్యాలెండర్ విడుదల అయ్యే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఇరవై వేలకుపైగా ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి కూడా లభించినట్లు తెలుస్తోంది. మిగతా వాటికి అనుమతి వచ్చిన వెంటనే వాటితో క్యాలెండర్ విడుదలకానుంది.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అరవై వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇందులో ఉపాధ్యాయ, పోలీస్, వైద్య, విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఉన్నాయి. టీజీపీఎస్సీ ద్వారా కూడా నియామకాలు జరిపింది. ఇందులో గ్రూప్ -3 మినహా మిగతా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి అయ్యింది. వాటిని కూడా త్వరలోనే పూర్తి చేయాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కసరత్తు చేస్తోంది. గ్రూప్-1, గ్రూప్-2 నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత దీన్ని చేపట్టనుంది. ఈ మూడు పరీక్షలను కామన్‌గా చాలా మంది అభ్యర్థులు రాసి ఉంటారు. అన్నింటిలో ఉత్తీర్ణత సాధించి ఉంటారు. అందుకే ముందు గ్రూప్-1, తర్వాత గ్రూప్ -2, అనంతరం గ్రూప్-3 నియామకాలు చేపడితే అభ్యర్థులు స్థాయి రీత్యా పోస్టులు ఎంపిక చేసుకుంటారు. అలా చేయకుంటే గ్రూప్-3 ఉద్యోగంలో జాయిన్ అయిన వ్యక్తికి గ్రూప్-1 వస్తే ఆ ఉద్యోగాన్ని వదిలేస్తాడు. దీని వల్ల ఆ పోస్టు ఖాళీ అవుతుంది. అలా కాకుండా ముందే గ్రూప్-1 భర్తీ ప్రక్రియ చేపడితే అందులో ఉద్యోగాలు రాని వ్యక్తి గ్రూప్-2 లేదా గ్రూప్-3 వచ్చి ఉంటే అందులో జాయిన్ అవుతారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న ఖాళీల భర్తీ ప్రక్రియ ఇప్పటికే ముగిసింది. ఇప్పుడు కొత్తగా ఏర్పడ్డ ఖాళీలను సేకరిస్తున్నారు. ఆయా శాఖల నుంచి వివరాలు తీసుకుంటున్నారు. వాటి ఆధారంగా ఆర్థిక శాఖ అనుమతులు పొందేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే 20 వేల ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి ఉంది. మరికొన్ని పోస్టులకు కూడా అనుమతి పొందిన తర్వాత అన్నింటిని క్యాలెండర్‌లో యాడ్ చేస్తారు. ఎప్పుడు ఏ నెలలో ఏ ఉద్యోగాలు భర్తీ చేయనున్నారో ఎన్ని రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి అవుతుందో ఆ క్యాలెండర్‌లో వివరంగా చెబుతారు. దీంతో నిరుద్యోగులు ప్రిపరేషన్ సులభమవుతుంది.ప్రభుత్వంలో ఉన్న ఖాళీలు, క్యాలెండర్‌లో పెట్టాల్సిన పోస్టులపై ప్రత్యేక కమిటీ కసరత్తు చేస్తోంది. ప్రక్రియను వీలైన త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తోంది. వివిధ కారణాలతో కొందరు ఉద్యోగాల్లో చేరకపోవడంతో ఆ పోస్టులు బ్యాక్‌లాగ్‌లో పడ్డాయి. అలాంటి ఉద్యోగాలు నాలుగు వేల వరకు ఉన్నాయి. ఇందులో గురుకుల నియామక బోర్డు పరిధిలోనే సగం ఉన్నాయి. ఇవి కాకుండా టీజీపీఎస్సీ ద్వారా చేపట్టిన నియామకాల్లో కూడా వంద వరకు బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. ఇవి కాకుండా ఇప్పటికే వివిధ విభాగాల్లో ఖాళీలు గుర్తించారు. ఆర్టీసీ, మెడికల్ విభాగాల్లో పదివేలు, 12వేలకుపైగా పోలీసు శాఖలో ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. అన్నింటికి ఆర్థిక శాఖ అనుమతి ఇస్తే త్వరలోనే నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని అధికారులు చెబుతున్నారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రులకు-శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్‌ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్‌ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్‌మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చుని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్‌ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్‌గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోందిద.

# 420 కోట్లు తాగేశారు..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోజు మద్యం దుకాణాలను మూసివేశారు. దీంతో అక్టోబర్ 1న భారీగానే మద్యం విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ 30న కూడా భారీగానే అమ్మకాలు చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 30న దాదాపు 333 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 1న 86 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మొత్తంగా 419 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంటున్నారు.ఈసారి స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల కావడం.. చాలామంది ఆశావాహులు పోటీలో ఉండడంతో దసరా నాడు విందులు వినోదాలు అధికంగా జరిగాయని తెలుస్తోంది. అందువల్లే మద్యం విక్రయాలు గతంతో పోల్చి చూస్తే ఎక్కువగా జరిగాయని అధికారులు అంటున్నారు. బీర్ల విక్రయాలు అధికంగా ఉండగా.. తర్వాతి స్థానంలో విస్కీ.. తర్వాత బ్రాందీ.. ఇక మిగతా స్థానాలలో ఇతర మద్యం రకాలు ఉన్నాయి.మద్యంతోపాటు మాంసం విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. గాంధీ జయంతి అయినప్పటికీ చాలామంది మాంసాన్ని వినియోగించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెపోతులను, మేకపోతులను వధించారు. తెలంగాణలో పెద్ద పండుగ కావడంతో పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించారు. నగరాలు, పట్టణ ప్రాంతాలలో మాత్రమే పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం మాంసం విక్రయాలు యధావిధి గానే సాగడం విశేషం.

## అరకు పర్యాటకులకు కారివాన్..

**విశాఖపట్టణం- సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఐఖఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఐఖఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు.



# టీడీపీ నాయకులే.. కల్తీ లిక్కర్ డాన్‌లు

(మొదటి పేజీ తరువాయి)

కల్తీ లిక్కర్ తయారు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఈ కేసులో మండల స్థాయి టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడు తోపాటు ఎనిమిది మంది కూలీలను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. కానీ ఈ కల్తీ మద్యం రాకెట్ వెనుక రింగ్ మాస్టర్, సూత్రధారుల పేర్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదు. అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రభుత్వ కీలక నేతను చంద్రబాబు, నారా లోకేష్‌లే కాపాడుతు న్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ప్రతి రెండు జిల్లాలకు ఒక యూనిట్ నెలకొల్పి లిక్కర్ దందా సాగిస్తున్నారు. తాగడానికి మంచినీళ్లు లేని గ్రామాలున్నాయి కానీ, మద్యం సరఫర జరగని గ్రామాలు ఏపీలో లేవు. వేళలతో సంబంధం లేకుండా 24 గంటలూ ఇంటికే మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర అంగళ్లలో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంత ఘోరంగా తయారైందో చెప్పాల్సిన పనిలేదు.

**లిక్కర్ స్కాం పేరుతో వైయస్‌ఆర్‌సీపీపై బురదచల్లారు**

వైయస్సార్‌సీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని ప్రజలను నమ్మించడానికి చంద్రబాబు చేయని కుటిల ప్రయత్నం లేదు. ఆధారాలు లేకపోయినా వైయస్సార్‌సీపీ నాయకులను, వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను కక్షపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసి వేధించడమే ధ్యేయంగా లిక్కర్ కుంభకోణం సృష్టించారు. మాజీ ఐఏఎస్‌లు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఎంపీ మిధున్‌రెడ్డిలను అక్రమంగా అరెస్ట్ చేశారు. తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి అరెస్టులు చేసినా ఆ కేసులు కోర్టుల్లో నిలబడలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ వరుసగా చీవాట్లు తింటోంది. కూటమి ప్రభుత్వ మోసాలతో ప్రజలు విసిగిపోయారు. 16 నెలల పాలనలోనే తీవ్రమైన వ్యతిరేకత తెచ్చుకుంది.

**స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారీ**

రాష్ట్రంలో కల్తీ మద్యం రాకెట్ దందాను టీడీపీ మద్యం సిండికేట్ వ్యవస్థీకృతం చేసింది. ప్రభుత్వ పెద్దల అండదండలతో జిల్లాలు, రీజియన్ల వారీగా పంచుకుని మరీ కల్తీ మద్యం దందాను సాగిస్తోంది. నాడు కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో స్పిరిట్‌ను కొనుగోలు చేయడానికి కేంద్రం ఇచ్చిన ఆదేశాలను టీడీపీ మద్యం సిండికేట్ తమ దందాకు అవకాశంగా మలుచుకుంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల్లోని స్పిరిట్ తయారీ పరిశ్రమల నుంచి డిస్టిలరీల పేరిట అవసరానికి మించి 'ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (వాడుక భాషలో స్పిరిట్ అంటారు) ను అక్రమంగా కొనుగోలు చేస్తోంది. ఆ విధంగా భారీగా కొనుగోలు చేసిన స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. అందుకోసం కల్తీ మద్యం యూనిట్లలో యంత్ర సామగ్రిని తెప్పించి పక్కాగా భారీ ప్లాంట్లనే నెలకొల్పారు. అక్రమంగా సేకరించిన స్పిరిట్‌ను డైల్యూట్ (పలుచన) చేసి అందులో కారమెల్, కలర్డ్ ఫ్లేవర్లు (రంగు నీళ్లు) కలిపి కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. వివిధ ప్రముఖ బ్రాండ్ల పేరిట లేబుళ్లు, బిరడాలు ఇతర ప్రాంతాల్లో తయారు చేయించి తెప్పిస్తున్నారు. ఆ కల్తీ మద్యాన్ని బాట్లింగ్ చేసి బ్రాండెడ్ మద్యంగా మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ఆ కల్తీ మద్యాన్ని తాగించడానికి గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగి బెల్ట్ షాపులు తెరుస్తున్నారు. లిక్కర్ షాపులకు అదనంగా పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 3,396 ప్రైవేటు మద్యం దుకాణాలుంటే, వాటికి అనుబంధంగా దాదాపు 75 వేల బెల్ట్ దుకాణాలు నడుస్తున్నాయి. ఆ మద్యం దుకాణాలు, బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. మద్యం నెట్‌వర్క్ అంతా టీడీపీ సిండికేట్ గుప్పిట్లో ఉండటంతో ఈ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది.

**ప్రతి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ**

టీడీపీ సిండికేట్ సాగిస్తున్న కల్తీ మద్యం విక్రయాలు చూస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో 4.26 కోట్ల ఐఎంఎల్ మద్యం కేసులు, 3.25 కోట్ల బీరు కేసులు విక్రయించారు. 4.26 కోట్ల ఐంఎఎల్ మద్యం కేసుల్లో 70 శాతం క్వార్టర్ బాటిళ్ల కేసులే ఉన్నాయి. అంటే 2.98 కోట్ల కేసుల్లో క్వార్టర్ బాటిళ్లే విక్రయించారు. ఒక్కో కేసులో 48 క్వార్టర్ బాటిళ్లు ఉంటాయి. ఈ లెక్కన 143 కోట్ల క్వార్టర్ బాటిళ్లు విక్రయించారు. దీన్నిబట్టి మొత్తం క్వార్టర్ బాటిళ్లలో మూడో వంతు కల్తీ మద్యం విక్రయించినట్లు అంచనా వేస్తున్నా రు. రాష్ట్రంలో అమ్ముడవుతున్న ప్రతి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమే. ఆ ప్రకారం దాదాపు 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల మేర కల్తీ మద్యాన్ని విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.110 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఒక్క ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యాన్ని తాగించి సొమ్ము చేసుకున్నారు.

**పవన్ కళ్యాణ్ స్పందించాలి**

ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కూటమి పాలనలో యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విక్రయాలపై స్పందించాలి. టీడీపీ హయాంలో సుగాలి ప్రీతి హత్య జరిగితే వైయస్సార్‌సీపీ హయాంలో జరిగినట్లు విష ప్రచారం చేసి రాజకీయంగా వాడుకున్నాడు. 34 వేల మంది మహిళలు అదృశ్యమయ్యా రంటూ ఆయన చేసిన ప్రచారం కూడా పచ్చి అబద్ధమని అసెంబ్లీలో కూటమి ప్రభుత్వమే స్పష్టం చేసింది. లేనివాటిని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్.. కళ్ల ముందు కల్తీ మద్యం దందా సాగిస్తూ లక్షల మంది ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వైయస్సార్‌సీపీ హయాంలో కల్తీ మ ద్యం విక్రయాలంటూ కూటమి నాయకులు విషం చిమ్మారు. కానీ కల్తీ లిక్కర్ తాగి ఒక్క మరణం కూడా సంభవించలేదని ఎన్‌సీఆర్‌బీ రిపోర్టులో స్పష్టం చేసింది. దీనిగురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద అక్రమ కేసులు నమోదు చేయడమే కాకుండా సోషల్ మీడియాకి అడ్డుకట్ట వేయాలన్న దుర్బుద్ధితో మంత్రుల కమిటీ వేశారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బురదజల్లిన కూటమి నాయకు లు, ఇప్పుడు వారు అధికారంలోకి రాగానే వైయస్సార్‌సీపీ నాయకులు నిజాలు మాట్లాడు తుంటే ఓర్వలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి కల్తీ మద్యం సరఫరా రాకెట్‌కి అడ్డుకట్ట వేయాలి. ప్రతి పక్షంపై దుష్ప్రచారం చేయడం మాని ప్రజల ప్రాణాలను కాపాడాలి. విచ్చలవిడిగా ఏర్పా టు చేసిన బెల్ట్ షాపులను తక్షణం మూసేయాలి.

# గూగుల్‌కు అడ్డంకులు.. సీఎం సీరియస్

**విశాఖపట్టణం- సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.
భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి,







ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావునిర్వాసితుల తరుపున కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇంటి నిర్మాణానికి మూడు సెంట్లు స్థలం డిమాండ్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు గంటా శ్రీనివాసరావు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. భూసేకరణకు సంబంధించి ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత.. దాన్ని పెంచడం ఎక్కడ జరగదని.. ఇక్కడ రైతుల విజ్ఞప్తిని తప్పకుండా పరిగణలోకి తీసుకుందామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతుల ముసుగులో వైసీపీ నేతలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అడ్డుకుంటున్న విషయంపై మాత్రం చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

**హైదరాబాద్- సూర్య వాస్తవం, అక్టోబర్ 04:** స్దానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు తెరవెనుక కసరత్తులు వేగవంతం చేశాయి. పదునైన వ్యూహాలతో స్థానిక ఎన్నికల బరిలో సత్తా చాటేందుకు సిద్దమయ్యాయి. అయితే ఈసారి ఎన్నికలు కాస్త వైవిధ్యంగా కనిపిస్తున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ప్రజాక్షేత్రంలోకి అధికార కాంగ్రెస్ అడుగుపెడుతోంది. మీరేంతో.. మీకంత.. అంటూ బిసిలను ఐక్యం చేసి, గంపగుత్తగా ఓట్లు సాధించే ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో? బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, తరువాత గవర్నర్ గ్రీన్ సిగ్నల్, అక్కడి నుండి రాష్ట్రపతి వద్ద వెయిటింగ్ వరకూ కాంగ్రెస్ పాచిక చేరింది. ఇప్పుడు బంతి రాష్ట్రపతి కోర్టులో ఉంది. ఇలా మా?దేం తప్పులేదు, మేము బిసిలకు చేయాల్సిందంతా చేస్తున్నాం, అడ్డుపడుతున్నది బిజేపినే అంటూ బిసిలకు బిజేపిని దూరం చేసే ప్రయత్నం చేస్తోందనేది పొలిటికల్ టాక్. అంతేకాదు బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా స్దానిక ఎన్నిక్లలో సీట్లు కేటాయిస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో , 565 మండలాల్లో స్దానిక ఎన్నికలు జరగబోతున్నాయి. కొత్త రిజర్వేషన్ల కేటాయింపు తరువాత ఏ కులాలకు తాజాగా సీటు కేటాయింపులు ఎలా ఉన్నాయంటే..ప్రధానంగా జెడ్పీ చైర్ పర్సన్ తాజా లెక్కలు పరిశీలిస్తే బీసీలకు 41.93శాతం , ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 , ఓసీలకు 25.80 శాతం సీట్లు కాటాయించింది. జిల్లాల వారీగా రిజర్వేషన్లు చూస్తే ఖమ్మ జిల్లా జడ్పీ చైర్మెన్ ఎస్టీ అభ్యర్దికి, ములుగు జడ్జీ చైర్మెన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. నల్గొండ జడ్పీ చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు, వరంగల్ ఎస్టీ, హన్మకొండ , జనగామ జడ్పీలు ఎస్సీ మహిళకు కేటాయించారు. జోగులాంబ గద్వాల్ , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ పదవులు ఎస్సీ మహిళ, సంగారెడ్డి ఎస్సీ కోటా, జయశకంకర్ భూపాలపల్లి, కరీంనగర్ , కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు బిసి అభ్యర్దులకు కేటాయించారు.నిర్మల్ , నిజామాబాద్ , సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జడ్జీలు బీసిలకు కేటాయించారు.మహబూబ్ నగర్ , మంచిర్యాల , నాగర్ కర్నూల్ , వనపర్తి , యాదాద్రి భువనగిరి జడ్పీలు బీసీ మహిళ ఇచ్చారు. ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట జడ్పీలు ఓసీ మహిళ కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్ , మెదక్ జడ్పీలు ఓసీ జనరల్ కు ఇచ్చారు. ఇలా స్దానిక ఎన్నికల్లో కీలకంగా మారిన జెడ్పీ చైర్ పర్సన్ స్దానాలో మీరెంతో , మీకంత అనే రూల్ ఫాలో అయ్యింది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.

**ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు**

రాబోతున్న స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో అన్ని పార్టీలకు ఆయువుపట్టులాంటివి. స్దానికంగా బలమైన కే?డర్ ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు , సర్పంచ్ లు, ఎంపీటీసిలు, జెడ్ పీటీసీలలో ఎక్కువ సీట్లు దక్కించుకోవడం ద్వారా ఓటు బ్యాంక్ ను మరింత బలో?పేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలే సరైన అవకాశం. ఈ ఎన్నికల్లో గెలుపు లెక్కల ఆధారంగానే మరో మూడేళ్ల తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. స్దానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్దులే ఆయా పార్టీలు అధికారం చేపట్టడంలో క్షేత్ర స్దాయిలో కీలకంగా వ్యవహరిస్తారు. స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ పాలకు కొలమానంగా ఆ పార్టీ భావిస్తోంది. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తుందనే నమ్మకం కల్పించామనే ధీమాతో ఉంది. గత పదేళ్లు అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు క్యాడర్ దూరమైయయింది. కేవలం కాంగ్రెస్ విధేయులు మాత్రమే పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కవ మంది ప్రజాప్రనిధులు కాంగ్రెస్ నుండి గెలిస్తే వారితో వచ్చే క్యాడర్ పార్టీకి బలంగా మారుతుందని అంచానా వేస్తోంది.అందులోనూ 42శాతం బిసి రిజర్వేషన్ సానుకూలంగా ప్రభావం చూపుతుందని భావిస్తోంది రేవంత్ సర్కార్. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ చిత్తశుద్ధి చూపించిందనే నమ్మకం జనాల్లోకి వెళ్లిందని, బీసీలంతా తమకే ఓటేస్తారనే బిసి మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం కూడా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్ వంటి అంశాలపై కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఇవన్నీ స్దానిక ఓటర్లపై ప్రభావం చూపే అంశాలు. ఈ ఎన్నికల్లో సత్తా చాటి ప్రతిపక్షాలకు గట్టి బదులివ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ.బీఆర్ఎస్ కూడా తామేం తక్కువ తినలేదంటూ స్దానిక పోరుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాల సాధిస్తే క్యాడర్ లో కొత్త జోష్ వస్తుందని నమ్ముతోంది. కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చిందనేది నిరూపించే ఎన్నికలు ఇవేనని గులాబీ నేతలు భావిస్తున్నారు. గల్లీ ఎన్నికలైనా.. ఢిల్లీ ఎన్నికలైనా కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి కూడా క్షేత్రస్దాయిలో తమ బలాన్ని పరిక్షించుకోవడానికి, లోకల్ గా పార్టీకి చికిత్స చేయడానికి స్దానిక ఎన్నికలే సరైన వేదికగా భావిస్తోంది. పార్టీలో సమన్వయ లోపంతో మంచిఫలితాలు రావడంలేదని భావనలో ఉంది. ఆ లోపాలను స్దానికంగా సరిచేసుకోవాలని, ప్రత్యర్దులకు గట్టి సమాధానం ఇవ్వాలని భావిస్తోంది.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



## సంపాదకీయం

### సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి ఏమైంది

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్ లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది. ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆరణి శ్రీనివాస్‌కు తప్పని పాత వాసనలు



తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

# అఖిలకు ఎదురుదెబ్బలు



కర్నూలు, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల కుటుంబం ఎటు వెళ్లింది? అఖిలప్రియ దెబ్బకు నిలబడలేకపోతున్నారా? లేక మౌనం గానే కొంతకాలం ఉండటం మంచిదని భావిస్తున్నారా? అన్నదిమాత్రం తెలియడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి మాత్రం యాక్టివ్‌గా పాల్గొనడం లేదని తెలిసింది. ఆయన తన వద్దకు వచ్చే కార్యకర్తలతో సమావేశం కావడం మినహాయించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పర్యటనలకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అందుకే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి కొంతకాలం వెయిట్ చేసిన తర్వాత తిరిగి యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డిని పార్టీ నాయకత్వం ఇటీవల ప్రశ్నించిందని సమాచారం. ఆళ్లగడ్డలో 2019 ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను ఓడించి గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను భూమా కుటుంబం కోల్పోయింది. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని రంగంలోకి దింపిన వైసీపీ విజయం సాధించింది. గంగుల కుటుంబం ఎప్పటి నుంచో ఆళ్లగడ్డపై పట్టు సాధించాలన్న ప్రయత్నంలో ఉంది. 1985లోనే గంగుల కుటుంబం ఆళ్లగడ్డ నుంచి గెలిచింది. ఆ తర్వాత 2019 వరకూ ఆ కుటుంబానికి గెలుపు దక్కలేదు. మూడున్నర దశాబ్దాల తర్వాత గంగుల ఇంట్లో గెలుపు బాజాలు వినిపించాయి. 2019 ఎన్నికల్లో గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు. దీంతో భూమా కుటుంబానికి సరైన ప్రత్యర్థి గంగుల అని ప్రజలు కూడా గుర్తించినట్లయింది అయితే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో పాటు ఆళ్లగడ్డలోనూ గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి కూడా డీలా పడ్డారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఓటమి పాలయినా ఆళ్లగడ్డలో తమ గెలుపు ఖాయమని భావించారు. కానీ ఆళ్లగడ్డ ప్రజలు కూడా గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిని ఓడించారు. దీంతో ఆయన ఒకింత డీలా పడ్డారని తెలిసింది. దీంతో పాటు అఖిలప్రియ భూమా కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారన్న కామెంట్స్ ఆళ్లగడ్డలో వినిపిస్తున్నాయి. గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి మరోసారి తన గెలుపు ఖాయమని, అయితే మరికొంత కాలం తర్వాత పార్టీలో యాక్టివ్ అవుతానని సన్నిహితులకు చెబుతున్నట్లు తెలిసింది. మొత్తం మీద అఖిలప్రియ దెబ్బకు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారంటూ సెటైర్లు వినపడుతున్నాయి.

## మహిళల ఆత్మగౌరవం కోసం

# ప్రాణాలొడ్డిన గూళపాళెం హంపన్న

- **హంపన్న సమాధి వద్ద నివాళి అర్పించిన ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు సురేష్ బాబు**



గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: స్వాతంత్ర్యం సిద్ధించి 79 వసంతాల సందర్భంగా అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో స్త్రీలను మానభంగం చేసి ఇంట్లో వారిని హత్యచేసినా క్షమాభిక్ష ప్రసాదించిన ప్రభుత్వం.. మహిళలను నగ్నంగా ఊరేగించి హత్యచేసి, పైశాచికానందం పొందుతున్న ఉన్మాదుల పట్ల నోరుమెదపని ప్రభుత్వం. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఆటగాళ్లపై లైంగిక వేధింపులు గురిచేస్తున్న ప్రజా ప్రతినిధుల పట్ల చర్యలకు ఉపక్రమించని ప్రభుత్వాలను మనం చూస్తున్నాం. సభ్యతగల సమాజంలో జీవిస్తున్నట్లు ప్రజలను భ్రమింపచేసి మహిళల హక్కులకు మేము చేసినంతగా ఎవరూ చేయలేదని మహిళా రిజర్వేషన్లు ప్రవేశ పెట్టారు. నేడు మహిళలపై అఘాయిత్యాలు, బాలికలపై లైంగిక దాడులు, సభ్యసమాజం తలదించుకునేల మన సంస్కృతి వారసత్వం మానవ విలువలు పతనమవుతున్న ఈ తరుణంలో నాడు బ్రిటిష్ సిపాయిల కామదాహానికి బలైపోతున్న మహిళల శీలాన్ని కాపాడేందుకు ఎదురునిలిచి బ్రిటిష్ సిపాయిల తుపాకి గుళ్లకు ప్రాణాలు వదిలిన అమరుడు గూళపాళెం హంపన్న గురించి స్మరించుకొని, ఆ భావజాలాన్ని, పోరాట పటిమను, స్ఫూర్తిని నేటి సమాజానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 1893లో అక్టోబర్ 4న అమరుడయ్యారు. వీర హంపన్న ప్రాణత్యాగానికి ప్రతీకగా దీనబంధు పట్టు కేశవ పిళ్ళై గుత్తి దాతల సహకారంతో సర్ థామస్ మన్రో సత్రం ఎదురుగా హంపన్న సమాధితో పాటు ఒక స్మారక స్థూపాన్ని నిర్మించింది. ఆ రోజుల్లో మిలిటరీ దండు విడిది చేసిందంటే మహిళలు ఇల్లు ఒదిలి బయటకు వెళ్ళేందుకు సాహసించేవారు కాదు. ప్రాణ భీతితో భయకంపితులయ్యేవారు. గుంతకల్లులో విడిది చేసిన సైన్యంలోని ఇద్దరు సిపాయిలు సాయంత్రం గ్రామ శివారులో షికారుకు వెళుతూ జొన్న చేనులో గడ్డి కోసుకుంటున్న ఇద్దరు మహిళలను చూశారు. ఆ ఇద్దరిమీద లైంగికంగా దాడిచేసేందుకు ప్రయత్నించారు. సిపాయిలు తమ వైపు రావడం గమనించిన మహిళలు భయంతో అక్కడి నుంచి పరుగు తీశారు. అయితే సిపాయిలు మాత్రం వారిని వదలక వెంబడించారు. అదే సమయంలో అక్కడి రైల్వే గేట్ కీపర్‌గా ఉన్న గూళపాళెం హంపన్న ఆర్తనాదాలతో పరిగెడుతున్న మహిళలను చూశాడు. హంపన్న వెంటనే వారి వద్దకు వెళ్లి తన గదిలోకి వెళ్లమని చెప్పారు. అనంతరం హంపన్న సిపాయిలకు అడ్డుగా నిలిచారు. అడ్డు తొలగమని సిపాయిలు హంపన్నకు అర్థం కాని భాషలో ఆదేశించారు. ఆయన బెదరలేదు. దీంతో ఆంగ్లేయ సిపాయిలు ఆగ్రహించి హంపన్నను తుపాకితో కాల్చి నేలకూల్చారు. తుపాకి పేలుడు శబ్దం విని రైల్వే పోలీసులు అక్కడికి పరుగులు తీశారు. దీంతో సిపాయిలు పారిపోయారు. తుపాకీ గుళ్ళకి నేలకొరిగిన హంపన్నను ప్రాణాలతో బతికించాలని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చినా ఫలితం లేకపోయింది. అప్పటికే ఆయన ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. హంపన్న ధైర్య సాహసాలకు, మానవత్వానికి మహిళల మాన ప్రాణాలు కాపాడేందుకు ప్రాణాలు పోగొట్టుకున్న అమరవీరుడికి గుర్తుగా గుత్తిలో ఒక స్థూపం నిర్మించారు. ఆ స్థూపం దిగువ భాగాన "యూరోపియన్ సిపాయిల బారి నుంచి ఇద్దరు మహిళలను రక్షించబోయి సిపాయిల తుపాకీ గుళ్లకు బలైన హంపన్న పార్థీవ దేహం ఇక్కడ పాతి ఉంది. హిందూపత్రికలో 1893-96లో ఈ కేసుకు సంబంధించి వచ్చిన వివిధ కథనాల ప్రకారం 1893 అక్టోబరు 4న గుంతకల్లు రైల్వే స్టేషన్ మీదుగా సికింద్రాబాద్ వెళ్తున్న ఆంగ్ల సైనికుల పటాలంలో కొందరు దుష్ప్రవర్తన, దురన్యాయానికి ప్రతిఘటించినందుకు రైల్వేగేటు కీపర్ అయిన గొల్ల హంపన్నను కాల్చి చంపారు. వెల్లింగ్టన్ నుంచి సికింద్రాబాద్ వెళ్ళే దారిలో గుంతకల్లు వద్ద పటాలం రైలు మారవలసి రావడంతో వారు ఒక మిలటరీ బంగళాలో దిగారు. సాయంకాల సమయంలో కొందరు మద్యపానం చేసి ఆ దారిలో వెళ్తున్న ఇద్దరు స్త్రీలపై అత్యాచార యత్నం చేశారు. దీంతో వారిద్దరూ పారిపోయి రైల్వే గేట్ కీపర్ గొల్ల హంపన్న శరణు కోరి, ఆయనకు కేటాయించిన చిన్న గదిలో దాక్కున్నారు. గది తలుపులు విరగ్గొట్టబోయి సాధ్యం కాకపోవడంతో తమను వారిస్తున్న గొల్ల హంపన్నను తుపాకీతో కాల్చి బంగళాకు పారిపోయారు. రైల్వే పోలీసులు కూడా అక్కడికి వచ్చారు. ఆ రాత్రి జరిగిన గుర్తింపు కార్యకలాపంలో హంపన్న తానున్న నీరసం స్థితిలో కాల్చిన వారిని గుర్తించలేకపోయారు. తర్వాతి రోజు పొత్తి కడుపు కింద, గజ్జల దగ్గర ఇరుక్కున్న తుపాకీ గుండు ప్రభావం వల్ల హంపన్న మరణించారు. గుత్తిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి టౌన్ హాల్ ఆవశ్యకతను గౌరవ శాసనసభ్యుల ముందు ఉంచి టౌన్ హాల్ నిర్మాణానికి అలాగే గుత్తి పట్టణాన్ని సుందరీకరించడం, పురాతన కట్టడాలను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం చొరవ చూపాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బి ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇతను మరణించి యూరోపియన్, హిందూ దేశస్తుల మెప్పు పొందాడు" అని ఆంగ్ల భాషలో రాసి ఉంది. బ్రిటీష్ పాలకులు గుత్తి దుర్గాన్ని సందర్శించినప్పుడల్లా హంపన్న స్మారక స్థూపానికి, ఘనంగా రాజ లాంఛనాలతో నివాళులు అర్పించేవారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు డా. యం. సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీ జబ్బార్ మియా, డా వెంకటేశ్వర రెడ్డి, నిజాముద్దీన్, 108 శ్రీనివాసులు, ఇషాక్ బాషా, రామదాసు అశ్వ నాగప్ప తదితరులు హంపన్న సమాధి వద్ద నివాళులు అర్పించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తెంపరి హంపన్న వీరోచిత మరణాన్ని కీర్తిస్తూ విద్వాన్ విశ్వం ఒకనాడు అనే పద్యకావ్యం రాసాడు.

**అందులో పద్యం ఒకటి**

ఈ వీరగల్లు గుడిలో
కావలి హంపన్న ఆత్మ కాపురముండున్
తావెక్కడ చాలును భర
తావనియే వాని ఆలయమ్మగును గదా
అని కొనియాడారు.



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
డిప్యూటి ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



## వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండండి

- సాయం కోసం 0877 22256776, 90008 22909 నెంబర్లను సంప్రదించండి
- తిరుపతి కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: నగరంలో వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు 0877 22256776, 9000822909 ను సంప్రదించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుండి వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలకు సాయం అందించేందుకు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లకు 0877 22256776, 9000822909 కాల్ చేయాలని తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సిద్దవటం పెన్నానది ఒడ్డున ఉన్న పోరంబోకు భూముల వివరాలు తెలపండి

- ఆర్టీఐ కింద కోరానన్న ఏపీ దళిత వేదిక మండల అధ్యక్షులు బత్తల శివకుమార్




సిద్దవటం, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: సిద్దవటం పెన్నానది ఒడ్డున గల పోరంబోకు భూముల వివరాలు తెలపాలని శనివారం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా కోరినట్లు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక మండల అధ్యక్షులు బత్తల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా చాలా వరకు వ్యవసాయమునకు ఉపయోగపడు, భూములు, భూస్వాములు స్వాధీనంలో ఉన్నాయని డిసెంబర్ 18, 2023వ తేదీన తెలియపరచి ఆ భూముల వివరాలు ఇవ్వవలసినదిగా కోరియున్నామన్నారు. సమాచార హక్కు చట్ట ప్రకారం పెన్నానది పరివాహక ప్రాంతములోని గ్రామాలు దాదాపు 20 గ్రామాలు ఉన్నాయన్నారు. ఆ గ్రామాలలోని నదీ పోరంబోకు భూములు ఆక్రమించిన వివరాలు అడిగియున్నామన్నారు. పెన్నానది పరివామక ప్రాంత పోరంబోకు భూమి ఎన్ని ఎకరములు ఉన్నాయో తెలియజేయాలని కోరామన్నారు. ఆయా భూములు ఎవరి స్వాధీనంలో వున్నాయో అడిగామన్నారు. మండలంలో ఎన్ని ఎకరములు బంజరు భూమి ఉన్నది, ఆ భూమి ఆక్రమణదారులు అర్హత లేని వారు పదుల సంఖ్యలో ఆక్రమించియున్నారు. కావున సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన ఎస్.సి., ఎస్.టి. లకు పట్టాలు ఇవ్వమని కోరినట్లు ఆయన తెలిపారు.

## వైయస్ జగన్ హయాంలోనే రాష్ట్రంలో సుపరిపాలన

- వైయస్సార్సీపీ రాష్ట్ర ఎస్ఇసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ



కమలాపురం, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోని సుపరిపాలన జరిగిందని వైయస్సార్సీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా నియమితులైన కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు.రాష్ట్ర వైసిపి ఎసిసి సభ్యుడుగానియామకమైన తర్వాత కమలాపురంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నో రకాల మతలబులు చేస్తున్నప్పటికీ 2029 లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదవి చేపట్టడం తథ్యమన్నారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ప్రచారాల కోసం కూటం నాయకులు పని చేస్తూ ఉంటే ప్రజల సంక్షేమం కోసం జగన్ మోహన్ రెడ్డి నాడు నిజాయితీతో నిబద్ధతతో విశ్వాసంతో నమ్మకంతో పనిచేశాడన్నారు.తన నియామ కానికి పూర్తిస్థాయిలో సహకరించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి గారికి పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి గారికి సహకరించిన ప్రతి నాయకుడికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.వైయస్సార్ పార్టీ విధానాల పట్ల నిబద్ధతతో అకుంఠిత దీక్షతో పనిచేసి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేంత వరకు తాము పూర్తిస్థాయిలో పార్టీకోసం పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.

## వీరభద్రుడి హుండీ ఆదాయం రూ.22 లక్షలు



అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో పర్మినెంట్ హుండీలు పహాణి కార్యక్రమం 01.07.2025 వ తేది నుండి 04.10.2025 వరకు అనగా 95 రోజులకు వీరభద్రస్వామి వారి హుండీ ఆదాయం రూ.1683610/-లు, శ్రీ భద్రకాళీ అమ్మవారి హుండీ ఆదాయం రూ.288310/-లు, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.83160/-లు, శ్రీ అఘోరాలింగేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.69750/-లు శ్రీ సుబ్రమణ్య స్వామి, కాలభైరవ స్వామి, శ్రీ నవగ్రహ మండపం హుండీ ఆదాయం రూ.48470/-లు మొత్తం రూ.2173300/-లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రాయచోటి బ్రాంచ్ నందు జమ చేయడమైనది. మరియు అన్నదానం హుండీ ఆదాయం రూ.126130/-లు మొత్తం ఎస్బిఐ అన్నదానం అకౌంట్ నందు జమ చేయడమైనది. మొత్తం హుండీ ఆదాయం రూ.2299430/- లు ఆదాయం వచ్చినది.బంగారు 43 గ్రాముల, 063 మిల్లి గ్రాములు , వెండి 1కేజీల 870 గ్రాములు. వచ్చినది. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమం శ్రీ సి. విశ్వనాథ్, జిల్లా దేవదాయశాఖ అధికారి గారి పర్యవేక్షణలో జరిగినది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీ డి.వి.రమణారెడ్డి గారు మరియు ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది , పోలీస్ సిబ్బంది గారు ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నట్లు తెలియజేసినారు.

# చేసేదే చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు

**దసరా కానుకతో ఆటో డ్రైవర్లకు కళ్లలో ఆనందం కనిపిస్తోందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభం**

**అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటోల ప్రదర్శన - ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపిన ఎమ్మెల్యే**

**జిల్లాలో 9275మంది ఆటో డ్రైవర్లకు రూ.13.91 కోట్ల లబ్ధి**







అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సభా వేదిక వరకు ఈ ప్రదర్శన సాగింది. మార్గమధ్యలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 9275 మంది ఆటో రిక్షా, మాక్సీక్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ కుటుంబాలకు రూ.13.91 కోట్ల సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం నగరం నుంచే ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు 15,000 రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 9275 మందికి, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1137 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రతియేటా అమలు చేయడం వలన రవాణా రంగం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం కొంత మందికి మాత్రమే 10వేలు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల ప్రారంభ సమయంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మొత్తం 67 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కృషి వలన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సంవత్సరకాలంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజల సొమ్ము ఆదాముతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం జిల్లాకే రెండు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, రవాణా శాఖ అధికారి సురేష్ నాయుడు, అడిషనల్ కమిషనర్ పావని, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు సింగవరం రవి, సుధాకర్ నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, పరమేశ్వర్, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి జిల్లా ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ళ సుధాకర్ నాయుడు, కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్ రాయల్ మధు, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, పావురాల శేఖర్, టిడిపి మహిళ నాయకురాలు వడ్డే భవాని, లక్ష్మీనాయుడమ్మ, చరిత, రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి యాదవ్, జోగి రాజేంద్ర, ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, కృష్ణం రఘు, కమ్మూరు నాగరాజు, బోయ శ్రీనివాసులు, దాడి మల్లికార్జున, సికిందర్, దాడి శ్రీనివాసులు, ఈడిగ నాగభూషణం, బోయ నాగరాజు, సిరిశాల భాస్కర్, బళ్లారి గోపాల్, రామకృష్ణ నాయుడు, జయరాం నాయక్ ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, అక్టోబర్ 4 : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 06వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆటోడ్రైవర్లకు అండగా సీఎం చంద్రబాబు : యువ నేత గుమ్మనూరు ఈశ్వర్






పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్.. ఆటో డ్రైవర్ల సేవలో పథకం పామిడి లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆటో డ్రైవర్లతో కలిసి అంబేద్కర్ సర్కిల్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈరోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలవాలని ఉద్దేశంతో దాదాపుగా రెండు లక్షల 90,234 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి 15000 చొప్పున వారి అకౌంట్ లోకి జమచేయడం జరిగిందని, ఈ లెక్కన ఏడాదికి దాదాపుగా 435 కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చు చేసినట్లు గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు మన కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తారని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ఆటో డ్రైవర్ల యూనియన్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకం

**విద్యార్థి దశలో ఆటో డ్రైవర్లతో ఏర్పడిన బంధం మరిచిపోలేను : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**ఎన్డీఏ మేనిఫెస్టోలో లేనప్పటికీ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదే : మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా**





అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: గ్రామాలు, పట్టణాల ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని విద్యార్థి దశలో ఆటో డ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధాన్ని మరిచిపోలేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం మదనపల్లె లోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.... ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించడంలో భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. పశ్చిమ దేశాలలో బస్సులు మెట్రో ట్రైన్ లాంటి ప్రజా రవాణా వ్యవస్థ ఎక్కువగా ఉపయోగంలో ఉంటుందని భారత దేశంలో జనాభా ఎక్కువగా ఉండటం వలన ప్రజా రవాణా సరిపోదన్నారు. అందువల్లే ఆటోలు క్యాబ్ ల అవసరం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. పట్టణాలలో సేవలందించడమే కాకుండా గ్రామాలను పట్టణాలను కలిపే కీలకమైన పాత్రను ఆటో డ్రైవర్లు పోషిస్తున్నారని పేర్కొన్నారు. తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు మరియు ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు ఆటో డ్రైవర్ల ద్వారా తీసుకున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. విద్యార్థిగా ఉన్న సమయంలో ఎంతోమంది ఆటో డ్రైవర్లతో భావోద్వేగమైన సంబంధాలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ కి వెళ్లే సమయంలో ఆటోలో వెళుతుండగా తన ఆందోళనను ఆటో డ్రైవర్ గుర్తించి ఇంటర్వ్యూ బాగా జరుగుతుంది సార్ అని చెప్పి మానసికంగా ధైర్యాన్ని ఇచ్చిన ఆటో డ్రైవర్ను మరచిపోలేనన్నారు. ఆటో డ్రైవర్లకు ఈరోజు అందించే 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, జీఎస్టీ 2.0 ద్వారా ఆటో డ్రైవర్లకు ఆటో మెయింటెనెన్స్ ఖర్చు తగ్గిందని తెలిపారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా మొత్తం 8835 లబ్ధిదారులకు 13.25 కోట్ల రూపాయల నగదు జమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాష మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం మాత్రమే ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. గతంలో పేదలందరికీ ఇళ్ల పథకంలో కేవలం కేంద్ర ప్రభుత్వం అందించే సహాయాన్ని మాత్రమే ప్రజలకు ఇచ్చే వారిని ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు. ఈరోజు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకం సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో లేదని అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నారా లోకేష్ గారు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య లేకుండా మెగా డీఎస్సీ ని పూర్తి చేశారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటోడ్రైవర్లకు 15వేల రూపాయల నగదును నందివడం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని వారి ఆత్మగౌరవాన్ని పెంచడం అన్నారు. లబ్ధిదారులకు సమస్య ఉంటే వారి సమస్యను రవాణా శాఖ దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల రవాణా శాఖ అధికారులు మరియు సిబ్బంది మదనపల్లి నియోజకవర్గ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆటోడ్రైవర్ల కళ్లల్లో సంతోషం : డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్





కర్నూల్, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కర్నూలు లోని రైల్వే స్టేషన్ నందు ఆటో డ్రైవర్ల కళ్ళలో పట్టరాని సంతోషాన్ని నింపిన ఆటో డ్రైవర్స్ తో కలిసి నాగేశ్వరరావు చంద్రబాబు నాయిడుకి పాలాభిషేకం నిర్వహించి ఆటో ర్యాలీ నిర్వహించడం జరింగింది. అనంతరం మున్సిపల్ సమావేశ భవనం నందు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడీ, ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు, కలెక్టర్ శ్రీమతి సిరి మున్సిపల్ కమిషనర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కరణం శ్రీనివాసులు, జడ్పీ సిఈఓ రాష్ట్రా స్థాయి, జిల్లా స్థాయి టీడీపీ నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించాడం జరిగింది. ఈ సందర్భంగా వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. పేదల సంక్షేమమే, అభివృధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఐటీ మినిస్టర్ లోకేష్ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు, అందులో భాగంగానే మన కర్నూలు జిల్లా లో 13495 మంది లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా 15000/- రూపాయలను అందజేసే కార్యక్రమం దసరా పండుగ సందర్భంగా పేదవాడి ఇంట్లో పండు గా తెచ్చిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ , ఐటీ మినిస్టర్ లోకేష్ బాబు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే కొంత మంది ఈకేవైసీ కానీ వారు భాపడవలసిన పని లేదు వారికీ కూడ సచివాలయం నందు ఈ కేవైసీ ఈ చేయించి త్వరలో వారికీ డబ్బులు పడేటట్లు చర్యలు చెప్పట్టడం జారుడుతుందని తెలియజేసారు.

## హాస్టల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు
- గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



తుగ్గలి, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: తుగ్గలి మండలం పెండేకల్ రైల్వే జంక్షన్ లోనే ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టల్లో 1990 సంవత్సరము నుండి చది విన విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమా న్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చదువు చెప్పిన గు రువులకు సన్మానం చేశారు.35 సంవత్సరాల తర్వాత కలుసు కున్న మిత్రులు తమ బాల్యంలో హాస్టల్లో ఉన్న మరుపురాని సం ఘటనలు గుర్తుకు చేసుకుంటూ ఒకరిని ఒకరు కౌగిలించుకొని త మ బాల్యంలో జరిగిన విషయా లను గుర్తుకు తెచ్చుకున్నారు.ఏ రా.. ఎలా ఉన్నావ్.. ఏం చేస్తు న్నావ్..నీవు సూపర్రా బాబు.అ ప్పటికీ,ఇప్పటికీ నీలో మార్పేం లే దు.నీవూ ఏమాత్రం మారలేదు రా అంటూ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న సమ్మేలనం లో చెప్పుకున్న కబుర్లివి.పదో తరగతి వరకు ఒకేచోట చదువు కున్నారు.35 ఏళ్ల తర్వాత మళ్లీ చదువులమ్మ ఒడిలో వారంతా కలుసుకున్నారు.ఆత్మీయ పలక రింపులు,అలింగనాల నడుమ మధుర స్మృతులను నెమరేసుకు న్నారు.తరగతి గదుల్లో కూర్చుని జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒక చోట చేరి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అలనాటి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు.చిన్న పిల్లల్లా కేరింతలతో సందడి చేశా రు.ఈ అపూర్వ ఘట్టానికి శనివారం పెండేకల్ జెడ్పీ ఉన్నత పాఠ శాల వేదికైంది.పూర్వ విద్యార్థు లంతా చేరుకోవడంతో సందడిగా మారింది. 35ఏళ్ల తర్వాత.వీరం తా 1990 సంవత్సరం నుండి హాస్టల్ లో చదివారు. కొందరు ఇంజనీర్లుగా,ఉపాధ్యాయులు గా,బ్యాంకు ఉద్యోగులుగా వీఆర్ ఓలుగా,మరి కొందరు వ్యాపారా ల్లో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.35 ఏళ్ల -క్రితం ఇక్కడ చదువుకొని ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉంటూ ఇప్పుడు కలుసుకున్నారు.ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహసిల్దార్ ఎస్ రవి మాట్లాడుతూ ఈ హాస్టల్లో చదివి న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థా యిలో ఉన్నారని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు విజయలక్ష్మి,ఆనా డు చదువు చెప్పిన ఉపాధ్యా యులు సుశీలమ్మ ,రంగన్న, బేగం, భూషప్ప ,జయచంద్ర, హాస్టల్ వార్డెన్ సుంకన్న ,సొసైటీ బ్యాంకు క్యాషియర్ చనగుండ్ల మధు నాయుడు, వీఆర్వో గోపా లకృష్ణ,పెండెకల్ హాస్టల్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశానికి హాజరైన నైరుతి రెడ్డి



గుత్తి, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: గుత్తి మండలం బేతపల్లి గ్రామం వైస్సార్సీపీ నాయకుడు జె.కంబా గిరి వారి భామర్ది చెక్క ప్రభు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాన్ని ఓపెనింగ్ చేసిన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు వై నైరుతి రెడ్డి గుత్తి పట్టణ కన్వీనర్ కప్పల బండ మధుసూ దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటే శ్వర రెడ్డి, ఈ కార్యక్రమంలో పా ల్గొన్న బేతపల్లి గ్రామ వైఎస్ఆర్సి పి నాయకులు గుత్తి మండలం ఎస్ సి సెల్ కన్వీ నర్ ఆంజనే యులు (అంజి) బేత పల్లి హరికృ ష్ణ,బోయ రాము,బోయ సూరి, బేతపల్లి ఆటో నారా యణ,వాలంటీర్ సురేష్, తిరుపాలు బోడెద్దుల హనుమయ్య,సు రేష,వీరాంజనేయులు, ఆది,ఆది నారాయణ,సుధాకర్,ఓబులేసు, జి వెంకటేష్,టి ఆదినారాయణ, బోడెద్దుల లాలెప్ప,మగ్గం రామాం జనేయులు,బోయ గడ్డ సుంకల య్య,చంద్ర,జగన్,ఓబులేసు,వైఎ స్ఆర్సిపి కార్యకర్తలు బంధుమి బంధుమిత్రులు హాజరు కావడం జరిగింది.

## మోటారు కొనడానికి వస్తూ కింద పడి వ్యక్తి మృతి

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: గోరంట్ల మండలంలోని మండలపల్లి వద్ద గల హైవే రోడ్డులో మోటారు కొనడానికి గోరంట్లకు తన ద్విచక్ర వాహనంలో వస్తూ అదుపుతప్పి కిందపడి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ బోయశేఖర్ తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం లోని పూలేటి పల్లి గ్రామానికి చెందిన రైతు రామాంజి నేయులు (54) అను వ్యక్తి తన పొలంలో వేసిన బోరులో వేసేందుకు మోటారు కొనుగోలు చేయడానికి గోరంట్ల కు ద్విచక్ర వాహనంలో వస్తుండగా, మండలపల్లి వద్దకు రాగానే అదుపు తప్పి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు, దీంతో వెంటనే వెనుక వస్తున్న వారు వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు,మృతుని కుమారుడు నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## అంకితభావంతో ప్రజలకు సేవ చేయండి

- అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టిసారించాలి - శాంతిభద్రతలు సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండండి
- స్పెషల్ బ్రాంచి సిబ్బంది, ప్రొబేషనరీ ఎస్సైల సమావేశంలో జిల్లా ఎస్పీ జగదీష్



అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: అనంతపురం జిల్లా స్పెషల్ .బ్రాంచి సిబ్బంది, ప్రొబేషనరీ ఎస్సైలతో సమావేశం నిర్వహించారు జిల్లా ఎస్పీ పి.జగదీష్. విధుల్లో ఎలా వ్యవహరించాలి, ప్రజలకు మెరుగైన సేవలు ఎలా అందించాలో దిశానిర్దేశం చేశారు.నిత్యం అప్రమత్తంగా ఉంటూ తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు.విధుల్లో పారదర్శకత, నిజాయితీ, నిష్పక్షపాతం, ముఖ్యమని ప్రొబేషనరీ ఎస్సైలకు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్పెషల్ బ్రాంచి సిబ్బంది పనితీరుపై సమీక్షించారు.మట్కా, పేకాట, నిషేధిత గుట్కా పదార్థాల విక్రయాలు ,అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. జిల్లాలో ఫ్యాక్షన్ మరియు శాంతిభద్రతలు సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఫీల్డ్ డ్యూటీలకు వెళ్లే జిల్లా ఎస్పీ సిబ్బందికి మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు జత షూస్ చొప్పున అందజేశారు.స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈసమావేశంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఎస్సై వెంకటక్రిష్ణ, ప్రొబేషనరీ ఎస్సైలు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## ఇరువురు ఆత్మహత్యాయత్నం : పరిస్థితి విషమం

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: గోరంట్ల మండలంలో ఇరువురు కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. వైద్య సిబ్బంది తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో డ్రైవర్ గా పనిచేస్తున్న నాగరాజు ( 38) కుటుంబ కలహాలతో సూపర్ వాస్ మోల్ సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా వెంటనే కుటుంబ సభ్యులు కనుగొని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, అలాగే గోరంట్ల మండలం లోని కరావుల పల్లి తండాకు చెందిన తిరుపాల్ నాయక్ (60)అను వ్యక్తి లక్ష్మణ్ రేఖ అను బొద్దింకల మందును సేవించగా ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు



మదనపల్లి, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: మదనపల్లి మండలంలో ఓ బాలుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి. శనివారం రాత్రి జరిగిన ఘటనపై బాదితుని కుటుంబీకుల కథనం.. సత్యసాయి జిల్లా, కదిరికి చెందిన నారాయణస్వామి, శకుంతల కొడుకు పవన్ (9)తో కలసి పల్లెలమీద వ్యాపారాలు చేస్తూ జీవనం సాగి స్తున్నారు. ఈ క్రమంలో రామాచార్లపల్లె వద్ద గుడారాలు వేసుకుని ఉంటున్నారు. వీరి పెంపుడు కుక్కలు పవనపై ఒక్క సారిగా దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి. కుటుంబీకులు బాధితున్ని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించగా కోలుకుంటూ ఉన్నాడు.

## కారు ఢీకొని అన్నదమ్ములకు తీవ్రగాయాలు





మదనపల్లె, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: బీ కొత్తకోట మండలంలో శనివారం కారు ఢీకొని అన్నదమ్ములు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై మదనపల్లి జిల్లా ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తంబళ్లపల్లె మండలం, మొండి రాగిమాను పల్లికి చెందిన అన్నదమ్ములు శశికుమార్ రెడ్డి (22), కిరణ్ కుమార్ రెడ్డి(24) బెంగళూరులో ఉంటున్నారు. ఇద్దరూ సొంతపనిపై స్వగ్రామం కు బైక్ లో వస్తుండగా, మార్గ మధ్యంలోని బికొత్తకోట మండలం, కూనితోపు వద్ద కారు ఢీకొని గాయపడ్డారు. స్థానికులు గమనించి బాధ్యతలను చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన చికిత్సల అనంతరం వారిని తిరుపతి రేకు వెళ్లాలని రెఫర్ చేశారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని బి కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి తెలిపారు.

## మిద్దె నుంచి పడి యువరైతుకు తీవ్రగాయాలు



మదనపల్లె, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: మదనపల్లె మండలంలో యువరైతు మిద్దె పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. శనివారం సాయంత్రం జరిగిన ఘటనపై బాధితుని కుటుంబీకులు, పోలీసుల కథనం.. పెంచుపాడు పంచాయతీ కొండ కింద చౌడేపల్లి కు చెందిన యువరైతు మోహన్ (30), తన మిద్దెపై వేలాడుతున్న ఇంటి సర్వీస్ వైరు తలకు తగలకుండా పక్కకు నెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు మిద్ది పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని, వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కి తీవ్రగాయాలు



మదనపల్లె, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: కురబలకోట మండలంలో శనివారం రాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనపై ముదివేడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలంలోని సింగన్నగారి పల్లెకు చెందిన వెంకటరమణ(52), స్థానికంగా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. సొంతపనిపై బైకులో అంగళ్లు సమీపంలోని దొమ్మన్న బావి వద్దకు వెళుతుండగా, మార్గ మధ్యంలోనే గోల్డెన్ వాలి కాలేజీ వద్ద గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ములకలచెరువు కల్తీ మద్యం కేసులో పదిమంది అరెస్ట్



మొలకలచెరువు, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: ములకలచెరువు కల్తీ మద్యం కేసులో 10మందిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి శనివారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ మీడియాకు తెలిపిన అరెస్టు వివరాలు... రూ.1.75 కోట్లకు పైగా ఖరీదైన యంత్రాలు, కల్తీ మద్యం, స్పిరిట్ డ్రమ్ములు, కార్కులు, కాళీ సీసాలు, మ్యాను ఫ్యాక్చరింగ్ యంత్రాలు, వాహనాలు, బాక్సుల్లో మద్యం శుక్రవారం సీజ్ చేశారు. నిందితులు హాజీ, బాలరాజు, మనిమారన్, అనంతన్, సూర్య, వెంకటేష్, సురేష్, మిథున్, అంతాదాస్, నాగరాజను అరెస్టు చేశామని తెలిపారు. అలాగే ఈ కేసులో నిన్నటి దినం తప్పించుకు పారిపోయిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు ఆ నలుగురిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని డిప్యూటీ కమిషనర్ జయరాజ్ తెలిపారు.



# 2023లో అదృశ్యమైన అమర్నాథ్



## రెండేళ్ల క్రితం నాటి హత్య కేసును ఛేదించిన పోలీసులు - నిందితుల అరెస్టు

పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: జిల్లాలో అనుమానాస్పదంగా మృతి చెంది మిస్టరీగా మారిన పాత కేసులపై శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేక దృష్టి సారించారు, పాత కేసులను ముమ్మరంగా దర్యాప్తు చేసి ముద్దాయిలను కోర్టులో హాజరపరిచి శిక్ష పడే విధంగా చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు, అందులో భాగంగా కదిరి సబ్ డివిజన్ పరిధిలోని నల్లచెరువు మండలంలో 2023 సంవత్సరంలో అమర్నాథ్ అనే వ్యక్తి అదృశ్యమయ్యారన్న ఫిర్యాదు పై నల్లచెరువు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది, కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి సిఐ, ఎస్సైలు దృష్టి సారించి రెండేళ్ల క్రితం నాటి హత్య కేసును చేదించడంతో పాటు ఇందులో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు వివరాలను శనివారం కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి, రూరల్ సీఐ నాగేంద్రలు మీడియా సమావేశంలో వెల్లడించారు.

**కేసు వివరాలు..**

అనుమానస్పద మృతి కేసులలో దర్యాప్తులో బాగంగా, నల్లచెరువు మండలం, అల్లుగుండు గ్రామానికి చెందిన షేక్ దాదాపీర్ అను ఇతనికి తన గ్రామానికి చెందిన తంగెడుకుంట అమర్ నాథ్ అను అతనితో పరిచయం ఉండగా, సదరు తంగెడుకుంట అమర్ నాథ్ తరచుగా షేక్ దాదాపీర్ ఇంటికి వస్తువు%శీ%డి, ఒక రోజు షేక్ దాదాపీర్ తన ఇంటిలో లేని సమయములో, తన కోసం ఇంటికి వచ్చివుండిన తంగెడుకుంట అమర్ నాథ్, తన భార్య స్నానం చేస్తూ ఉండగా, అది తన సెల్ ఫోన్ లో వీడియో రికార్డింగ్ చేసి, తన బార్యను లైంగిక కోరిక తీర్చమని అడిగినాడని, అలా తన భార్య అతని కోరిక తీర్చకుంటే సదరు వీడియోను తన గ్రామ ప్రజలకు చూపించి పరువు తీస్తానని బెదిరిస్తూ ఉండటంతో, ఆ విషయం తన బార్య ద్వార తెలుసుకొన్న షేక్ దాదాపీర్, ఇదే విషయం గురించి తన స్నేహితులైన కదిరి టౌన్ కు చెందిన పఠాన్ మహమ్మద్ యాసిన్ మరియు నల్లచెరువు మండలం, కుమ్మరవాండ్లపల్లి కి చెందిన పటాన్ సాధిక్ బాష లకు చెప్పి, ఎలాగైనా అమర్ నాథ్ ను చంపాలని నిర్ణయించుకొని, అందుకు తన స్నేహుహుతులు కూడా ఒప్పుకొనగా, ఎలాగైనా సదరు తంగెడుకుంట అమర్ నాథ్ ను చంపాలని నిర్ణయించుకున్నార న్నారు. ఒక పథకం ప్రకారం ముగ్గురు కలసి 10-06-2023 వ తేదీన రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో తంగెడుకుంట అమర్ నాథ్ ను కదిరి రూరల్ మండలం, బాలప్పగారిపల్లి సమీపంలో గల గుట్ట వద్దకు ఆటోలో పిలుచుకొని వచ్చి, అక్కడ అతన్ని రాళ్ళతో కొట్టి చంపి, అక్కడ నుండి అతని శవాన్ని ఆటోలో శ్రీ సత్య సాయి జిల్లా, నల్లచెరువు మండలం, తవలంమర్రి పంచాయతీ, బండ్రేపల్లి గ్రామ పొలాలలో గల చెర్లోపల్లి డ్యాం వద్దకు తెచ్చి, శవం కాళ్లకు తాళ్ళతో రాతి బండను కట్టి చెర్లోపల్లి డ్యాం నీళ్ళలో పడవేసి వెళ్లిపోయారు. సదరు కేసు దర్యాప్తు లో భాగంగా, షేక్ దాదాపీర్, పఠాన్ మహమ్మద్ యాసిన్, పటాన్ సాధిక్ బాషలపై నేరము చేసినట్లు తెలియడంతో, కదిరి రూరల్ సీఐ ,నల్లచెరువు ఎస్ ఐ,లకు రాబడిన సమాచారం మేరకు, వారి కోసం వెతుకుతూ వుండగా, నిన్నటి దినం అనగా 03-10-2025 వ తేదిన రాత్రి 7.30 గంటలకు సదరు షేక్ దాదాపీర్, పఠాన్ మహమ్మద్ యాసిన్, మరియు పటాన్ సాధిక్ బాష లు నల్లచెరువు పోలీస్ స్టేషన్ నందు లొంగి పోగా, మహజరుదారుల సమక్షంలో, వారిని అరెస్ట్ చేసి, వారు నేరంనకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.







# ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్




## 22 లక్షల విలువ చేసే వెండి, బంగారం స్వాధీనం

అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: చేసిన అప్పులు తీర్చడానికి ఆలయాలకు కన్నం వేసి, వెండి ఆభరణాలు చోరీ చేశారు ముగ్గురు స్నేహితులు. పేకాట, మద్యం వంటి వ్యసనాలకు అలవాటుపడిన ముగ్గురు దొంగతనాలు చేయడం ప్రారంభించారు.తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఆ ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అనంతపురం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 22 లక్షల రూపాయల విలువైన బంగారు,



వెండి ఆభరణాల తో తయారు చేసిన అమ్మవారి శిరస్సులు, ఇతర అలంకరణ వస్తువులను భారీగా స్వాధీనం చేసుకున్నారు.ఏపీ తోపాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా ఆ ముగ్గురు దొంగలు 20 ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డారు" అని ఎస్పీ జగదీష్ చెప్పారు.ఆలయాల టార్గెట్ తాళం వేసి ఉన్న ఇళ్లు, ఆలయాలను టార్గెట్ చేసిన ముగ్గురు దొంగలు రెండు రాష్ట్రాల్లో అనేక చోట్ల చోరీలకు పాల్పడ్డారని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. అనంతపురం జిల్లా శెట్టూరు మండలం మా కొడుకు గ్రామానికి చెందిన వి.మర్రిస్వామి అలియాస్ సంగీత (45), అదే గ్రామానికి చెందిన వి రాజు (37),, శెట్టూరు మండలానికి చెందిన ముచ్చర్ల శ్రీనివాసులు (49) మధ్య స్నేహితం ఉందని, మద్యం పేకాట వంటి వ్యసనాలకు బానిసైన వారు చేసిన అప్పులు తీర్చడానికి చోరీలు మార్గంగా ఎంచుకున్నట్లు ఎస్పీ వివరించారు. రాష్ట్రంలోనే కాకుండా జిల్లాకు పొరుగునే ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కూడా చోరీలకు పాల్పడిన విషయం కూడా వెలుగులోటకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల నుంచి 22 లక్షల రూపాయల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ జగదీష్ వివరించారు. అందులో 12.350 కిలోల వెండి, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 కిలోల ఇత్తడి గంటలు, ఐదు కిలోల రాగి బిందె నిందితులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి జగదీష్ వివరించారు. ఓ చోరీ కేసులో పట్టుబడిన నిందితులకు రెండు రాష్ట్రాల్లోని అనేక సంఘటనలతో సంబంధం ఉన్నట్లు. కళ్యాణదుర్గం రూరల్, అర్బన్ పోలీసులు చేసిన దర్యాప్తులో వెల్లడైందని ఎస్పీ వివరించారు.

# భీమవరం రోడ్డును ప్రారంభించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ







నాయుడుపేట, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు నుండి భీమవరం గ్రామం వరకు 25 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మించిన సరికొత్త రోడ్డును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మేనకూరు గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి భీమవరం రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నా స్వగ్రామమైన భీమవరం అభివృద్ధి నా ప్రాధాన్యత. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు నాబార్డ్ నిధులతో ఈ రోడ్డు నిర్మించాం. భీమవరం గ్రామం మరింత అభివృద్ధి చెందేందుకు అన్ని విధాల కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను, సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక నాయకులు, భీమవరం ఉపసర్పంచ్ , ఏఎంసీ డైరెక్టర్, మండల ఎస్ సి సెల్ అధ్యకులు గోను బాబు ఘనంగా ఆహ్వానించారు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి స్వాగతం పలికారు. స్థానికులు, నాయకులు శాలువాలు కప్పి ఆహ్వానించారు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ మరియు జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉయ్యాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు భీమవరం ఉపసర్పంచ్- ఏఎంసీ డైరెక్టర్ - మండల ఎస్ సి సెల్ అధ్యకులు గోను బాబు , సంచి కృష్ణయ్య, పార్థసారథి, నెలవల రాజేష్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గోను బాబు, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, తుపాకుల కన్నెమ్మ, తహసిల్దార్ ఎం. రాజేంద్ర, పలు అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

## వానవోలు రంగనాథ స్వామి దేవాలయంలో విజయ దశమి ఉత్సవాలు



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: గోరంట్ల మండలం లోని వానవోలు రంగనాథ స్వామి దేవాలయం నందు విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దేవి స్వామి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ బూర్గుల సుధాకర, ఎస్ఎస్ఎఫ్ కండ ధర్మ ప్రచారక్ లక్ష్మీనారాయణ, సహకార సంఘం డైరెక్టర్ గంగాధర్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సాయినాథ్ రెడ్డి, గంగంపల్లి పూల గంగాధర్, పూల వరుణ్ రాయల్, ఈడిగ బాలకృష్ణ, కే రామచంద్రరావు, వానవోలు ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు లింగమయ్య, అక్కులప్ప, గంగాద్రి, లక్ష్మీనరసమ్మ , రామాంజనమ్మ, ఆలయ పూజారి శ్రీధర్, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు..

# "హైలెస్సో" పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్



సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. దసరా సందర్భంగా సుధీర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ అండ్ డివైన్ వైబ్ తో వున్న పోస్టర్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్ కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

**తారాగణం:** సుధీర్ ఆనంద్, శివాజీ, నటాషా సింగ్, నక్ష శరణ్, అక్షర గౌడ, మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య

# సంతాన ప్రాప్తిరస్తు




యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీతో స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ సింగర్ గా మారారు. ఈ చిత్రంలో ఆయన 'అనుకుందొకటిలే..' పాటను పాడటం విశేషం. "సంతాన ప్రాప్తిరస్తు" చిత్రంలో గర్భగుడి వెల్ నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పంచనున్నారు. తన దగ్గరకు చికిత్స కోసం వచ్చిన కథానాయకుడికి ధైర్యం చెబుతున్న సందర్భంలో డాక్టర్ భ్రమరం పాత్ర నేపథ్యంగా 'అనుకుందొకటిలే..' పాటను ఆకట్టుకునేలా రూపొందించారు. 'అనుకుందొకటిలే..' పాట ఎలా ఉందో చూస్తే - అనుకుందొకటిలే, అయ్యిందొకటిలే,అయిపోలేదులే, గేరే మార్చులే, భ్రమరం ఫార్ములా ఫెయిలే అవదులే, కళ్లే మూసుకో, నన్నే నమ్ముకో.. అంటూ వినోదాత్మకంగా సాగుతుందీ పాట. ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేయగా, బాలవర్ధన్ లిరిక్స్ అందించారు. వెన్నెల కిషోర్ ప్రొఫెషనల్ సింగర్ లా పాడి ఆకట్టుకున్నారు. విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

**నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు**

# నవంబర్ 7న "ది గర్ల్ ఫ్రెండ్"



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు ఓ స్పెషల్ వీడియోతో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. నవంబర్ 7న ఈ చిత్రాన్ని హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'ప్రేమికులుగా మనం ఒకే టైపా, ఒకరికొకరం ఎంతవరకు కరెక్ట్ ?, రకరకాల కారణాలతో కలిసే ప్రేమికుల్లో ఎంతమందికి ఈ క్లారిటీ ఉంటుంది ?. మీకు ఉందా ?, నవంబర్ 7న థియేటర్స్ కు రండి డిస్కస్ చేద్దాం..' అంటూ ప్రేక్షకుల్ని రశ్మిక, దీక్షిత్ ఇన్వైట్ చేస్తున్న రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వీడియో ఇన్నోవేటివ్ గా ఉండి ఆకట్టుకుంటోంది.

**నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు**






# విండీస్‌పై 140 పరుగుల తేడాతో భారత్ విజయం

వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ క్రికెట్‌లో భారత్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది, తమ తొలి టెస్ట్ మ్యాచ్ 3వ రోజున వారిని పూర్తిగా ఓడించింది. శుబ్‌మాన్ గిల్ నేతృత్వంలోని జట్టు విజయం సాధించడానికి లక్ష్యాన్ని ఛేదించాల్సిన అవసరం లేకుండా గెలుపొందింది. ఎందుకంటే వారు మూడో రోజు రెండవ సెషన్‌లో విండీస్ జట్టును ఆలౌట్ చేసింది. దీంతో ఇన్నింగ్స్, 140 పరుగుల తేడాతో జయభేరీ మోగించింది. అక్టోబర్ 2, 2025న అహ్మదాబాద్‌లో స్వదేశీ జట్టు దాదాపుగా అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ ఓడిపోయిన తర్వాత విండీస్ ముందుగా బ్యాటింగ్ చేసింది.కానీ లంచ్ సమయానికి విదేశీ జట్టును 90పరుగులకే ఐదు వికెట్లు కూలిపోయాయి. ఆపై వారిని 162 పరుగులకు ఆలౌట్ చేశారు.తర్వాత భారత్ బ్యాటింగ్ తిరుగులేని విధంగా సాగింది. కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ వైస్ కెప్టెన్ రవీంద్ర జడేజా సెంచరీలు చేశారు. అలాగే కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. వీరోచిత బ్యాటింగ్ కారణంగా 448 పరుగుల వద్ద భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌ను డిక్లర్ చేసింది. అప్పటికే భారత్ కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయింది. భారత్ డిక్లేర్ చేయడంతో 286 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించి మరిన్ని పరుగులు చేసి భారత్‌కు టార్గెట్ లక్ష్యంతో విండీస్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత వారి బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పు లేదని అర్థమైంది. భారత్ బౌలింగ్‌ను ఎదుర్కోలేక పేకమేడలా కుప్పకూలిపోయారు. లంచ్ సమయానికి 66పరుగులకే 5వికెట్లు కోల్పోయారు. రెండో సెషన్ ప్రారంభమైన కాసేపటికే విండీస్ జట్టు కేవలం 146 పరుగుల వద్ద ముగించింది.

ఫలితంగా, భారతదేశం మొదటి టెస్ట్ మ్యాచ్‌ను గెలుచుకుంది. మొహమ్మద్ సిరాజ్ రెండు ఇన్నింగ్స్‌లలో 7 వికెట్లు పడగొట్టాడు, 2-2తో డ్రాగా ముగిసిన ఇంగ్లాండ్ పర్యటన నుంచి ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు.తొలి టెస్ట్‌లో భారత క్రికెట్ జట్టు ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన క్యాచ్ పట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ క్యాచ్ వీడియోను ঃఅఅఎ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో షేర్ చేసింది. వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లోని ఎనిమిదో ఓవర్. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్ చేస్తున్నాడు. బ్యాట్స్‌మన్ తగెనరైన్ చంద్రపాల్ ఆఫ్ సైడ్ వైపు ఆడటానికి ప్రయత్నించాడు, కానీ బంతి అతని బ్యాట్ అంచుకు వెళ్లి గాలిలోకి బౌన్స్ అయింది. ఆ తర్వాత నితీష్ రెడ్డి తన కుడి వైపుకు ఎగిరి అసాధ్యమైన డైవింగ్ క్యాచ్ తీసుకున్నాడు. బంతి అతని చేతుల్లోకి పడటంతో స్టేడియం మొత్తం చప్పట్లతో మార్మోగింది.

ఇండియా లబ వెస్టిండీస్: తర్వాత ఏమిటి? ఈ సిరీస్‌లో భారతదేశం ఇప్పుడు వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ మ్యాచ్‌లో తలపడనుంది. ఆ మ్యాచ్ అక్టోబర్ 10, 2025 నుంచి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది.

# టాప్‌లోకి ఆస్ట్రేలియా

- శ్రీలంకతో మ్యాచ్ రద్దు - ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్



**కొలంబో:** ఐసిసి మహిళల ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంక-ఆస్ట్రేలియా జట్ల మధ్య శనివారం జరగాల్సిన మ్యాచ రద్దయ్యింది. సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరగాల్సిన మ్యాచ్‌కు టాస్ ముందు నుంచి వాన కురుస్తూనే ఉండడంతో ఆట రద్దయ్యింది. దాంతో ఇరుజట్లకు ఒక్కో పాయింట్ దక్కింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా.. మధ్నాహ్యానికి ఇరుజట్ల ప్లేయర్లు స్టేడియానికి చేరుకు న్నారు. కానీ, టాస్ వేద్దామనుకునే సమయానికి వాన మొదలైంది. ఆ తర్వాత అది భారీ వర్షంగా మారింది.

కటాఫ్ సమయం రాత్రి 8:00 గంటలు తర్వాత కూడా వర్షం తగ్గలేదు. దీంతో రిఫరీ, అంపైర్లు కెప్టెన్లు ఆటపట్టు, అలీసా హేలీతో మాట్లాడి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో ఆసీస్, లంకకు చెరొక పాయింట్ దక్కింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 89 పరుగులతో ఓడించిన కంగారూ టీమ్‌కు మూడు పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. శ్రీలంక జట్టు మాత్రం ఒకే ఒక పాయింట్‌తో ఐదో స్థానంలో నిలిచింది. ఇంగ్లండ్, బంగ్లాదేశ్, భారత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

**న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డెవాన్‌షైర్ ఔట్..**

మహిళల వన్డే వరల్డ్ కప్‌ను ఓటమితో ప్రారంభించిన న్యూజిలాండ్‌కు మరో షాక్ తగిలింది. రెండో మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న ఆల్‌రౌండర్ ఫ్లోరా డెవాన్‌షైర్ అనూహ్యంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కోసం నెట్స్‌లో సాధన సమయంలో ఫ్లోరా గాయపడింది. ఫీల్డింగ్ చేస్తుండగా ఈ యంగ్‌స్టర్ ఎడమ చేయికి బలమైన గాయమైంది. ఆమెను పరీక్షించిన వైద్యులు కోలుకునేందుకు కనీసం రెండు నుంచి మూడు వారాలు సమయం పడుతుందని తెలిపారు.

దాంతో.. ఫ్లోరా స్థానంలో సీనియర్ క్రికెటర్ హన్నా రొవేను ఎంపిక చేశారు సెలెక్టర్లు. మాత్ హన్నా రొవేకు ఇది మూడో వరల్డ్ కప్. పేస్ ఆల్‌రౌండర్ అయిన ఆమెకు 60 వన్డేలు ఆడిన అనుభవం ఉంది. 'మేమం దరం ఫ్లోరా వైదొలగడంతో చాలాబాధ పడుతున్నాం. తను వరల్డ్ కప్ ఆడడం కోసం చాలా కష్టపడింది. అవకాశం లభించిందనే సంతోషంలో ఉన్న తను గాయపడడంతో ఆరంభంలోనే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది' అని హెడ్‌కోచ్ బెన్ సాయెర్ వెల్లడించింది.

## సమగ్ర శిక్ష విభాగంలో

# అగ్రకులాల ఆధిపత్యం..!

### అర్హత, అనుభవం లేకున్నా సెక్టోరియల్ పోస్టుల్లో పాగా



అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: అనంతపురం సమగ్ర శిక్ష విభాగంలో అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులను పక్కన పెట్టి పంతం నెగ్గించుకుంటున్న సమగ్ర శిక్ష అధికారులు. ఇటీవల సమగ్ర శిక్షలో సెక్టోరియల్ పోస్టులకు సంవత్సరం తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ లకు అవకాశం కల్పించాలని ప్రజా సంఘాల అనేకసార్లు వినతి పత్రం సమర్పించారు. అయినప్పటికీ తన కున్నటువంటి వ్యతిరేక భావనతో సమగ్ర శిక్ష అధికారులు వ్యవహరిస్తున్నారు. సెక్టోరియల్ పోస్టుల్లో అందరూ అగ్రవర్ణస్తులకే దక్కింది. గతంలో జిల్లా కలెక్టర్‌ని తప్పుదోవ పట్టించి రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం చేశారు. ఏయంఓగా నియమింపబడిన కె. వేణుగోపాల్ ఏపీసీ గా పనిచేస్తున్న అధికారి చిరకాల పరిచయస్తుడు కావడం, ఈయనకు కనీసం ఐదు సంవత్సరాలు అనుభవం లేకున్నా ఇవ్వడం జరిగింది దీనికి రూల్ ప్రకారం ఐదు సంవత్సరాలు అనుభవం ఉండాలి, అనుభవం లేకున్న వ్యక్తిని నియమించారు. ఏఏయంఓ కన్నడ పోస్టు నియమింపబడిన పోస్టుకు కనీసవిద్య అర్హత డిగ్రీ స్థాయిలో కన్నడ మీడియం ఉండాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు అర్హత లేకుండానే పోస్ట్ కట్ట పెట్టారు పైగా ఎస్జీటీ టీచర్ గా కొనసాగుతున్నారు. కేవలం తమ కులస్తులకు కట్టబెట్టడం జరిగింది. ఏసియంఓగా నియమింపబడిన కే చంద్రశేఖర్ ఎస్జి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్కూల్ అసిస్టెంట్ కంటే ఎక్కువ అర్హతలు ఎక్కువ మార్కులు వచ్చిన స్కూల్ అసిస్టెంట్ కి ఇవ్వకుండా ఎస్జిటి టీచర్ అయిన తమ కులస్తుడినే ఏపిసిఅధికారి నియమించారు. ఇవన్నీ చూస్తుంటే వడ్డించేవారు మనవారు అయితే ఎక్కడ కూర్చుంటే ఏముంది అన్న చందంగా మారింది. కే రామచంద్ర కేవలం ఏఎస్ఓ పోస్టుకు మాత్రమే అప్లై చేశారు కానీ అప్లై చేయని ఆలస్కే పోస్ట్ కట్ట పెట్టడం జరిగింది దీనికి ప్రధాన కారణం ఏపిసి నిర్వాహకం. ఏఎస్ఓ గా నియమింపబడిన నరసింహ రెడ్డి కంటే ఎక్కువ అర్హతలు ఉన్న చాలా మంది ఉపాధ్యాయులు ఉన్నారు వారిని కాదని ఆయనకు పోస్ట్ ఇవ్వడం జరిగింది. ఇలా నియమించిన ప్రతి సెక్టోరియల్ పోస్టుకు ఒక చరిత్ర ఉంది. నియమించిన సెక్టోరియల్ పోస్టులలో ఒక్కటంటే ఒక్క పోస్టు కూడా దళిత బహుజన వర్గాలకు ఇవ్వకుండా నేను చెప్పిందే వేదం నేను చేసిందే చట్టం అన్న చందంగా మారింది సమగ్ర శిక్ష విభాగం. ఈ అక్రమ నియామకాలను ఎత్తిచూపిన అధ్యాపకులపై అలాగే రిజర్వేషన్ వర్గాలకు చెందిన సంఘాల నాయకులపై గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రిజర్వేషన్ పరిరక్షణ సంఘం నాయకుడికి షోకాజ్ మెమో జారీచేశారు. దళిత బహుజన వర్గాలు ఓట్లు వేస్తేనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కేవలం ఒక కులం ఓటేస్తే వచ్చేదా. ఇప్పటికైనా నియామకాల్లో అర్హత అనుభవం ఉన్న ఎస్టి ఎస్సి బీసీ మైనార్టీలకు చోటు కల్పించాలి అలాగే అర్హత అనుభవం లేని వారిని ఇంటికి పంపాలి, ఇలాంటి నియామకాలు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

## వేపచెట్టుకు అమ్మవారి ఆకారం



పత్తికొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: ఈ సృష్టిలో అప్పుడప్పుడు ఎన్నో అద్భుతాలు చోటుచేసుకుంటూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో నమ్మలేని వింత ఘటనలు ఎన్నో జరుగుతుంటాయి. కొన్ని ఘటనలు చూస్తే మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తే మరికొన్ని భయం కలిగించే అంశాలు ఉంటాయి. మనం ఊహించిన దానికంటే అనుకోని అనుభవాలే ఎక్కువగా ఎదురవుతుంటాయి. వేపచెట్టుకు పాలుకారడం, సాయిబాబా ఫోటో నుంచి విభూది రాలడం, వినాయకుడు పాలు తాగటం లాంటి మరెన్నో ఘటనల గురించి గతంలో విన్నాం. అలాగే కొన్ని చోట్ల గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలు ప్రత్యక్షం కావడం, కొంతమంది వ్యక్తులపై అమ్మవారు వాలి భవిష్యత్తు గురించి చెప్పడం, చెట్ల కింద అమ్మవారి విగ్రహాలు వెలియడం వంటి ఘటనలు గురించి విన్నాం. తాజాగా అలాంటి ఘటన ఒకటి చోటుచేసుకుంది. ఓ చెట్టుకు అమ్మవారికి ఆకారం పత్తికొండ మండలం హొసూర్ గ్రామంలో బయటపడటంతో.. చుట్టుపక్కల వారంతా భక్తి శ్రద్ధలతో పూజలు చేయడం ప్రారంభించారు. తమ ఇష్టదైవం.. వేప చెట్టుపై ప్రత్యక్షం అయ్యిందంటూ భక్తులంతా ఈ చెట్టు వద్దకు క్యూ కట్టి పూజలు చేస్తున్నారు. హొసూర్ గ్రామం ఎస్సీ కాలనీ గుడికి ఎదురుగా వేప చెట్టుకు అమ్మవారి ఆకారం బయటపడింది. దీంతో వేప చెట్టుపై అమ్మవారు వెలిశారని భక్తులు మొక్కులు చెల్లించడం ప్రారంభించారు. పసుపు కుంకుమలతో బొట్లు పెట్టి, ఆభరణాల అలంకరించి పూజలు చేశారు స్థానికులు. కాలనీవాసులు ఇంటి ఇలవేల్పుగా భావించే సాక్షాత్తు పెద్దమ్మతల్లి వేప చెట్టుపై దర్శనం ఇచ్చిందంటూ.. అమ్మవారి రూపం ఆకారం ఏర్పడిన చోట భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమలు రాసి , ఆభరణాలు అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేపచెట్టు పై అమ్మవారు వెలిశారన్న సమాచారం పట్టణం లోని వివిధ కాలనీవాసులకు తెలియడంతో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు.



## గోరంట్ల మండలంలో ఉషాశ్రీ చరణ్ పర్యటన





గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: గోరంట్ల మండలంలోని వెంకట రమణపల్లి పంచాయతీ శెట్టిచిన్నంపల్లి గ్రామం నందు పలు ముఖ్య నాయకులను కలిసి పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని, నియోజకవర్గంలో ఈ సారి వై.యస్.అర్.సీపీ జెండా ఎగురవేయాలని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ కోరారు, ఈ సందర్భంగా ఆమె మండలంలో వివిధ పంచాయితీలలో పర్యటించారు, అలాగే యువ నాయకుడు శివప్రసాద్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడడంతో శాస్త్ర చికిత్స అనంతరం వారి స్వగృహానికి వెళ్లి శివప్రసాద్ రెడ్డిను పరామర్శించారు, అలాగే కొండాపురం పంచాయితీ చలమయ్య గారి పల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మరణించడంతో వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,కమ్మవారిపల్లి పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట రంగారెడ్డి కంటికి శాస్త్రచికిత్స చేయించుకోవడంతో అనంతరం వారి స్వగృహానికి వెళ్లి వెంకటరంగారెడ్డి ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి,ఉమాశంకర్ రెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి, రఘురామి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పులేరు సురేష్ రెడ్డి,ప్రతాప్ సింగ్ ,మాజీ సర్పంచ్ శివారెడ్డితో పాటు గోరంట్ల, సోమందేపల్లి, పరిగి మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఆటో డ్రైవర్ల సేవలో' స్కీం ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

- **సంఘీభావంగా ఆటోలతో డ్రైవర్ల ర్యాలీ**

పెనుకొండ, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల ఖాతాల్లో రూ.15,000/ చొప్పున ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. డ్రైవర్లకు ఆర్థిక సాయం కింద 'ఆటో డ్రైవర్ల సేవలో' పేరుతో కొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,90,996 మంది డ్రైవర్లకు ఈ లబ్ధి చేకూరనుంది, అదేవిదంగా పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 761 మంది 11,415,000 ( ఒక కోటి పద్నాలుగు లక్షల పదిహేను వేళ రూపాయలు ) మందికి లబ్ది చేకూరగ నేడు సంఘీభావంగా పెనుకొండ లో రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలతో వై జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీ గా బయలు దేరి అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు, ఈ కార్యక్రమంలో కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ, ఆర్డీవో ఆనందరావు డీఎస్పీ నర్సింహప్ప ఆర్టీవో అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు ,నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## సదా ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

- **యువనేత గుమ్మనూరు ఈశ్వర్**



గుత్తి, సూర్యవాస్తవం, అక్టోబర్ 4: గుత్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ టో డ్రైవర్లకు అండగా నిలుస్తూ దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గుంతక ల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామి డి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణం నందు ఆటో డ్రైవ ర్లకు సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుత్తి ఆర్ అండ్ బి బంగ్లా నుండి పట్టణంలోని ఎన్టీఆ ర్ సర్కిల్ వరకు ఆటో డ్రైవర్ల తో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పిం చిన నాటినుండి ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతు న్నారు అని స్వయంగా తెలుసుకొ ని వారికి అండగా నిలవాలని ముఖ్య ఉద్దేశంతో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు ఆటోడ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించి ఒక్కో లబ్ధిదా రునికి 15000 రూపాయలు ఈ రోజు వారి అకౌంట్లోకి జమ చేయ డం జరిగిందని తెలిపారు గత ప్ర భుత్వంలో ఆటో డ్రైవర్లకు అర కొరగా పదివేల రూపాయలు ఇస్తే మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 15000 ఇచ్చిన ఘనత మన సీఎం ది అని తెలి పారు.ఈ కార్యక్రమంలో గుత్తి ప ట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలగేరిలో కాఫీ విత్ వైసీపీ క్యాడర్ కార్యక్రమం

- **పాల్గొన్న మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్**

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 4: గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయితీ లో గల కలగేరి గ్రామంలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుడ్ మార్నింగ్ అంటూ ప్రజలతో మమేకమై కాఫీ త్రాగుతూ ప్రజలందరినీ రాష్ట్ర మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ పలకరించారు,ఈ సందర్భంగా గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతాష్ఠితకంగా చేపట్టిన వైసీపీ డిజిటల్ బుక్ ను ఉషాశ్రీ చరణ్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్స్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు,ఎన్నికల సమయంలో కేవలం ఓట్ల కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగ విఫలమైంది గతంలో కులమతాలకు పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందజేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, జడ్పీటీసీ పాలే జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి,రఘురామి రెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి ఫక్రోద్దిన్,మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి,కాన్వెంట్ అంజన రెడ్డి,మాజీ సర్పంచ్ పీవీ శివారెడ్డి తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )